# మూడు సంబంధాల ద్వారా సహజమైన మరియు శ్రేష్ఠమైన పాలన ......7-11-89

ఈరోజు విశ్వ స్నేహి అయిన బాప్‌దాదా విశేషంగా నలువైపుల ఉన్న స్నేహి పిల్లలను చూస్తున్నారు. బాబా స్నేహం మరియు పిల్లల స్నేహం; రెండూ ఒకదానికంటే మరొకటి ఎక్కువ. స్నేహం అనేది మనసుకి, తనువుకి అలౌకిక రెక్కలను ఇచ్చి సమీపంగా తీసుకువస్తుంది. స్నేహంలో ఎంతటి ఆత్మిక ఆకర్షణ ఉందంటే అది పిల్లల్ని బాబా వైపుకి ఆకర్షించి బాబాతో కలయిక జరుపుకోవడానికి నిమిత్తమవుతుంది. బాబాని మనసుతో కలుసుకున్నా, సాకార తనువుతో కలుసుకున్నా కానీ రెండు అనుభవాలు స్నేహం యొక్క ఆకర్షణ ద్వారానే అవుతాయి. పరమాత్మ యొక్క ఆత్మిక స్నేహమే బ్రాహ్మణులైన మీకు ఈ దివ్య జన్మను ఇచ్చింది. ఈరోజు ఇప్పుడిప్పుడే ఆత్మిక సర్చ్‌లైట్ ద్వారా నలువైపుల ఉన్న బ్రాహ్మణ పిల్లల స్నేహమయ ముఖాలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న అనేక మంది పిల్లల యొక్క మనస్సు యొక్క పాట మనోమిత్రుడైన బాబా వింటున్నారు. బాప్‌దాదా స్నేహి పిల్లలందరికీ అంటే సమీపంగా ఉన్నా, దూరంగా ఉన్నా కానీ మనస్సుతో సమీపంగా ఉన్నవారికి స్నేహానికి బదులు వరదానం ఇస్తున్నారు – సదా అదృష్టవంతులు అవ్వండి, సదా సంతోషవంతమైన ముఖం కలిగి ఉండండి, సదా సంతోషం అనే భోజనం ద్వారా ఆరోగ్యంగా ఉండండి, సదా సంతోషం అనే ఖజానాతో సంపన్నంగా ఉండండి!

ఆత్మికస్నేహమే దివ్యజన్మను ఇచ్చింది. ఇప్పుడు వరదాత బాబా యొక్క వరదానాల ద్వారా దివ్యపాలన జరుగుతుంది, పాలన అందరికీ ఒకని ద్వారా, ఒకే సమయంలో, ఒకేవిధంగా లభిస్తుంది. కానీ లభించిన పాలన యొక్క ధారణ నెంబర్‌వారీగా తయారుచేస్తుంది. విశేషంగా ముఖ్యమైన మూడు సంబంధాల ద్వారా పాలన అనేది అతి శ్రేష్ఠమైనది మరియు సహజమైనది కూడా. తల్లితండ్రి ద్వారా వారసత్వం లభిస్తుంది. వారసత్వం యొక్క స్మృతి ద్వారా పాలన లభిస్తుంది. దీనిలో ఏ కష్టం లేదు. శిక్షకుని ద్వారా రెండు మాటల యొక్క చదువులో కూడా ఏ కష్టం లేదు. సద్గురువు ద్వారా వరదానాల అనుభూతి యొక్క పాలన, దీనిలో కూడా ఏ కష్టం లేదు. కానీ కొంతమంది పిల్లలలో ధారణ లోపంగా ఉన్న కారణంగా సమయాన్ని అనుసరించి సహజాన్ని కష్టంగా చేసుకునే అలవాటు అయిపోయింది. కష్టంగా చేసుకునే సంస్కారం సహజంగా అనుభవం చేసుకోవడాన్ని కష్టం చేసేస్తుంది. కష్టం అయిపోయిన కారణంగా, ధారణ యొక్క లోపం కారణంగా పరవశం అయిపోతున్నారు. ఈవిధంగా పరవశం అయిన పిల్లల యొక్క జీవిత లీలను చూసి బాబాకి దయ వస్తుంది. ఎందుకంటే బాబా యొక్క ఆత్మిక స్నేహానికి గుర్తు – పిల్లల యొక్క ఏ బలహీనతను కానీ, లోపాన్ని కానీ బాబా చూడలేరు. మన పరివారం యొక్క లోపం మన లోపమే అవుతుంది. కనుక బాబాకి అసహ్యం కాదు, దయ వస్తుంది. బాప్‌దాదా అప్పుడప్పుడు పిల్లల యొక్క ఆది నుండి ఇప్పటి వరకు ఉన్న జాతకాన్ని చూస్తున్నారు. కొంతమంది పిల్లల జాతకంలో దయే దయ కనిపిస్తుంది. కొంతమంది పిల్లల జాతకం విశ్రాంతినిచ్చేదిగా ఉంది. ఆది నుండి అంత్యం వరకు ఉన్న మీ జాతకాన్ని పరిశీలించుకోండి. మిమ్మల్ని మీరు చూసుకుని మూడు సంబంధాల యొక్క పాలన యొక్క ధారణ సహజంగా మరియు శ్రేష్ఠంగా ఉందా అనేది మీరు తెలుసుకోవచ్చు. ఎందుకంటే సహజంగా నడవటం అనేది రెండు రకాలుగా ఉంటుంది.

Created by Universal Document Converter

1. వరదానాల ద్వారా సహజ జీవితం 2. లెక్కలేనితనంతో సహజ జీవితం. వరదానాల పాలనతో సహజంగా నడిచే ఆత్మలు జాగ్రత్తగా ఉంటారు కానీ లెక్కలేనితనంతో ఉండరు. అటెంక్షన్ యొక్క టెంక్షన్ ఉండదు. ఇలా జాగ్రత్తగా ఉండే ఆత్మలకు సమయం, సాధనాలు మరియు పరిస్థితులు అనుసారంగా బ్రాహ్మణ పరివారంతో పాటు, బాబా యొక్క విశేష సహాయం యొక్క సహయోగం ప్రాప్తిస్తుంది. అందువలన అన్నీ సహజంగా అనుభవం అవుతాయి. కనుక పరిశీలించుకోండి - ఈ విషయాలన్నీ నాకు సహయోగిగా ఉన్నాయా? ఈ అన్ని విషయాలలో సహయోగమే సహజయోగిగా తయారు చేస్తుంది. లేకపోతే అప్పుడప్పుడు చిన్న చిన్న పరిస్థితులు, సాధనాలు, సమయం, సహయోగులు మొదలైనవారు ఉన్నా కానీ, పరిస్థితి చీమలాంటిది అయినా కానీ చిన్న చీమ మహారథీని కూడా మూర్ఛితం చేసేస్తుంది. మూర్ఛితం అయిపోవటం అంటే వరదానాల సహజ పాలన అనే శ్రేష్ట స్థితి నుండి క్రిందకి పడవేస్తాయి. కష్టం మరియు శ్రమ ఈ రెండూ మూర్ఛితం అయిన దానికి గుర్తు. ఈ విధితో మీ జాతకాన్ని పరిశీలించుకోండి. ఏమి చేయాలో! అర్థమైందా?

**సదా మూడు సంబంధాల యొక్క పాలనలో పాలింపబడేవారికి, సదా సంతుష్టమణి అయ్యి సంతుష్టంగా ఉండే మరియు సంతుష్టత యొక్క మెరుపు వెదజల్లేవారికి, సదా ఫాస్ట్ (తీవ్ర) పురుషార్థిగా అయ్యి స్వయం ఫస్ట్ జన్మలో ఫస్ట్ అధికారాన్ని పొందే ఆత్మలకి, ఇటువంటి అదృష్టవంతులైన పిల్లలకి వరదాత బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## దివ్యత సంగమయుగీ బ్రాహ్మణులకు అలంకారం ..... 11-11-89

ఈరోజు దివ్యబుద్ధి విధాత, దివ్యదృష్టిదాత తన యొక్క దివ్యజన్మధారి దివ్య ఆత్మలను చూస్తున్నారు. బాప్‌దాదా ప్రతీ బిడ్డకి దివ్య జీవితాన్ని ఇచ్చారు అంటే దివ్య సంకల్పం, దివ్య మాట, దివ్య కర్మ చేసే దివ్యమూర్తులుగా తయారుచేశారు. దివ్యత సంగమయుగి పిల్లలైన మీ యొక్క శ్రేష్ట అలంకారం. 1. సాధారణత 2. దివ్యత. దివ్యతకు గుర్తు మీ అందరికీ తెలుసు. దివ్యజన్మ తీసుకున్న ఆత్మ ఏ ఆత్మకి అయినా తన దివ్యనయనాల ద్వారా అంటే దృష్టి ద్వారా సాధారణతకు అతీతమైన దివ్య అనుభూతులు చేయిస్తుంది. వారి ఎదురుగా రాగానే సాధారణ ఆత్మ తన సాధారణతను మర్చిపోతుంది. ఎందుకంటే ఈ రోజుల్లో సమయానుసారంగా వర్తమానం యొక్క సాధారణ జీవితంతో చాలామంది సంతుష్టిగా లేరు. ముమ్మందు ఈ జీవితం అసలు జీవితం కానే కాదు, ఈ జీవితంలో ఏమైనా క్రొత్తదనం కావాలనే మాట వస్తుంది. అలౌకికత, దివ్యత ఈ రెండూ జీవితానికి విశేష ఆధారాలు. స్థూలంగా దప్పికతో నీటి కోసం అల్లాడే మానవులు ఒక్క నీటి బిందువు కోసం నలువైపుల వెతుకుతారు అదేవిధంగా దివ్యత కోసం దప్పికగా ఉన్న ఆత్మలు నలువైపుల వెతుకుతూ, తపిస్తూ కనిపిస్తారు. తపించేవారు ఎక్కడికి చేరుకుంటారు? మీ దగ్గరకి చేరుకుంటారు. ఆవిధంగా దివ్యత యొక్క ఖజానాతో సంపన్నం అయ్యారా? ప్రతి సమయం దివ్యత అనుభవం అవుతుందా లేక అప్పుడప్పుడు సాధారణంగా, అప్పుడప్పుడు

Created by Universal Document Converter